بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ



# హజ్రత్ ఖల్లాద్ బిన్ అమర్ బిన్ జమూహ్ అన్సారి, హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమిర్ రజియల్లాహు అన్‌హుమ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల సద్గుణముల విశ్వాసభరిత, ఆసక్తికర ప్రస్తావన

## కీ॥శే॥ గౌ॥ అహ్మద్ షహీద్ గారి సతీమణి సిస్టర్ ఆలియా షహీద్ అమెరికా గారి ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 11.01.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

హజ్రత్ ఖల్లాద్ బిన్ అమర్ బిన్ జమూహ్ అన్సారి బద్రి అనుచరులలో ఒకరు. వారు తమ తండ్రి హజ్రత్ అమర్ బిన్ జమూహ్, సోదరులు హజ్రత్ మఆజ్, హజ్రత్ అబూ ఐమన్, హజ్రత్ మవూజ్‌లతో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. బదర్ యుద్ధము కొరకు బయలు దేరుచుండగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ సైన్యముతో కలిసి మదీనాకు కొంత దూరాన సఖ్యా అనే ప్రాంతములో విడిది చేసిరి.

హజ్రత్ ఖల్లాద్ ఇట్లనిరి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హసీఖా అనే ప్రాంతము పేరును మార్చి సఖ్యా అని పెట్టిరి. ఈ స్థలమును కొనుగోలు చేయాలని నా మనసులో కోరిక కలిగెను. కాని నా కంటే ముందే హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ దానిని రెండు ఒంటెలకు బదులు కొనుగోలు చేసిరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయమును విన్నప్పుడు ఈ కొనుగోలు ఎంతో లాభదాయకమని అనిరి.

ఖల్లాద్, వారి తండ్రి హజ్రత్ అమర్ బిన్ జమూహ్, హజ్రత్ అబూ ఐమన్ ముగ్గురు ఉహద్ యుద్ధములో పాల్గొని, అమరులైరి. హజ్రత్ ఖల్లాద్ తండ్రి హజ్రత్ అమర్ బిన్ జమూహ్ గురించి ఇట్లు ప్రస్తావన గలదు. బదర్ సందర్భమున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం జిహాద్ కొరకు పిలుపునిచ్చిరి. అమర్ కాలికి నొప్పి వున్నందున వారి కుమారులు బదర్ యుద్ధములో పాల్గొనకూడదని వారిని నిలువరించిరి. కాని ఉహద్ సందర్భమున అమర్ తన కుమారులతో ఇట్లనిరి. నన్ను మీరు బదర్ యుద్ధములో కూడ పాల్గొననివ్వలేదు. ఉహద్ సందర్భమున మీరు నన్ను ఆపలేరు. నేను తప్పక వెళుతాను, ఉహద్‌లో పాల్గొంటాను. కనుక వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనిరి. ఈ సారి కూడ నా కుమారులు నన్ను జిహాద్‌లో పల్గొనకూడదని అంటున్నారు. నేను మీతో కలిసి ఈ జిహాద్‌లో పాల్గొనాలని ఆశించుచున్నాను. అల్లాహ్ ప్రమాణము! అల్లాహ్ తఆలా నా హృదయపూర్వక కోరికను నెరవేర్చి, నాకు అమరత్వము ప్రసాదించును. ఈ కుంటి కాలుతోనే నేను స్వర్గములో ప్రవేశించెదను.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అమర్! నిస్సందేహంగా నీ అచేతనను అల్లాహ్ తఆలా స్వీకరించును. కనుక జిహాద్ నీకు తప్పనిసరి కాదు. కాని వారి కుమారులకు కూడ ఇట్లు చెప్పిరి. మీరు వీరిని సత్కార్యము నుండి ఆపకండి, వారి హృదయపూర్వక కోరిక ఇలా వున్నప్పుడు పాల్గొననివ్వండి. అల్లాహ్ తఆలా వారికి అమరత్వము ప్రసాదించును కావచ్చు. ఆ తర్వాత హజ్రత్ అమర్ తమ ఆయుధలు ధరించి ఇట్లు ప్రార్థన చేయుచు ఉహద్ వైపు ప్రయాణమైరి. اللھم ارزقنی شھادۃ ولا تردّنی الی اھلی خائبا అనగా ఓ అల్లాహ్! నాకు అమరత్వము ప్రసాదించుము. అసఫలముగా నన్ను నా ఇంటికి తిరిగి పంపకుము. అల్లాహ్ తఆలా వారి ప్రార్థనను స్వీకరించి వారికి అక్కడ అమరత్వము ప్రసాదించెను. హజ్రత్ ఖల్లాద్ తల్లి హజ్రత్ హింద్ బిన్తె అమర్ హజ్రత్ జాబిర్ బిన్

అబ్దుల్లాహ్ అత్తమ్మ అగుదురు. ఉహద్ యుద్ధములో హ(జత్ హింద్ తన భర్త, తన కుమారుడు, తన సోదరులు అమరులైన తర్వాత వారి పార్థివ దేహాలను ఒంటెపై పెట్టుకొనిరి. కాని వారి గురించి ఆదేశము అందిన తర్వాత వారికి తిరిగి ఉహద్‌నకు చేర్చిరి. వారు అక్కడే ఉహద్‌లో సమాధి చేయబడిరి.

ఈ సందర్భమును వివరించుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. హ(జత్ ఆయిషా ఉహద్ యుద్ధ స్థితిగతులను తెలుసుకొనుటకు మదీనా స్త్రీలతో కలిసి గృహము నుండి బయటకు వచ్చిరి. వారు హ(రహ్ అను ప్రాంతమునకు చేరగా వారికి హింద్ బిన్తె అమర్ తారసపడిరి. వారు తమ ఒంటెను నడుపుచుండిరి. ఆ ఒంటెపై వారి భర్త, హ(జత్ అమర్ బిన్ జమూహ్, కుమారుడు హ(జత్ ఖల్లాద్ బిన్ అమర్, సోదరుడు హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ పార్థివ దేహులుండెను. అక్కడ వున్నటువంటి ప్రజల పరిస్థితి గురించి నీవు ఏమైనా చెప్పగలవా? అని హ(జత్ ఆయిషా అడిగిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమంగానే వున్నారు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమంగా వున్నందున ప్రతి ఆపద సులభమగును, వారు క్షేమంగా వున్నందున బాధ పడాల్సిన విషయమేమి లేదని ఆమె తెలిపిరి.

ఒంటె పై ఎవరెవరున్నారు? అని హ(జత్ ఆయిషా అడిగిరి. నా సోదరుడు, నా కుమారుడు ఖల్లాద్, నా భర్త అమర్ బిన్ జమూహ్ వున్నారని ఆమె చెప్పిరి. నీవు వారిని ఎక్కడికి తీసుకుళ్ళుచున్నావని హ(జత్ ఆయిషా అడిగిరి. వారిని మదీనాలో సమాధి చేయుటకు నేను తీసుకెళ్ళుచున్నానని అనిరి. అనంతరం వారు తమ ఒంటెను నడుపగా అది అక్కడే కూర్చొనెను. కాని దాని ముఖమును ఉహద్ వైపు చేసి నడపగా అది వెంటనే వేగంగా నడువసాగెను. కనుక హ(జత్ హింద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ సంఘటన గురించి తెలిపిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఈ ఒంటెను అల్లాహ్ తఆలా అలా నడిపించెను. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇట్లనిరి. ఓ హింద్! అమర్ బిన్ జమూహ్, నీ కుమారుడు ఖల్లాద్, నీ సోదరుడు అబ్దుల్లాహ్ స్వర్గములో పరస్పరం మిత్రులు. బదులుగా హింద్ ఇట్లు వేడుకొనెను. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నన్ను అల్లాహ్ తఆలా వారి వద్దకు పంపాలని నా కొరకు కూడ ప్రార్థన చేయగలరు.

ప్రస్తావించబడుచున్న రెండవ అనుచరులు హ(జత్ ఉఖ్బా బిన్ ఆమిర్. వారి తల్లి పేరు ఫఖీహ్ బిన్తె సకన్ కాగా తండ్రి పేరు ఆమిర్ బిన్ నాబి. మొట్ట మొదట మక్కాలో విశ్వసించిన ఆరుగురు అన్సార్‌లలో హ(జత్ ఉఖ్బా బిన్ ఆమిర్ ఒకరు. వారు బైఅతె అఖ్బా ఊలాలో కూడ పాల్గొనిరి. ఆ ఆరుగురి పేర్లు ఇట్లు గలవు. బనూ నజ్జార్‌కు సంబంధించిన అబూ ఇమామ అసద్ బిన్ జరార, విశ్వసించువారిలో వీరు మొదటి వ్యక్తి. ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం తాత అబ్దుల్ ముత్తలిబ్ తల్లి గారి కుటుంబమునకు చెందిన ఔఫ్ బిన్ హారిస్. బనూ జరీఖ్‌కు చెందిన రాఫి బిన్ మాలిక్. ఇప్పటి వరకు అవతరించిన పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి బహుకరించిరి. బనీ సల్మాకు చెందిన ఖత్బా బిన్ ఆమిర్. బనీ హరామ్‌నకు చెందిన ఉఖ్బా బిన్ ఆమిర్. బనీ అబీద్‌నకు చెందిన జాబిర్ బిన్ అబ్దుల్లాహ్. అనంతరం వీరు ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుమతి తీసుకొని వెళ్ళుచుండగా మమ్ములను అంతర్యుద్ధము చాలా బలహీనపర్చినది, మాలో పరస్పరం చాలా విభేదాలు యున్నవి. మేము యస్రబ్‌నకు వెళ్ళిన తర్వాత మా సోదరులకు మేము ఇస్లాం సందేశము అందిస్తాము. మీ ద్వారా అల్లాహ్ తఆలా మమ్ములను మరల ఏకము చేయవచ్చును. అటులైనచో మేము అన్ని రకాలుగా మీకు సహకరించెదము అని చెప్పిరి. వీరు తిరిగి పోయిన తర్వాత వీరి వలన యస్రబ్‌లో ఇస్లాం గురించి చర్చ మొదలయ్యెను.

యస్రబ్ వారి తరపున బాహ్య కారణములపరంగా మక్కాలో ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సంవత్సరము ఆశాజనకంగా గడిపిరి. వారి వలన ఎలాంటి ఫలితములు వెలువడును, యస్రబ్‌లో సఫలము లభించునా లేదా అని తరచుగా వారు ఆలోచించేవారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆ రోజులలో మక్కా ప్రజల దౌర్జన్యములు అధికమగుచుండెను. ఇస్లాంను

అంతమొందించుటకు ఇదే సువర్ణ అవకాశమని వారు బాగుగా అర్థము చేసుకొనియుండిరి. కాని ఈ అతి క్లిష్టమైన సమయములో కూడ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి వినమ్రులైన అనుచరులు ఒక గట్టి పర్వతము వలె తమ స్థానములో నిలబడిరి. ఎందుకనగా ఇంత కంటే కష్టమైన సమయము ఇస్లాం ఎన్నడు ఎదుర్కొనలేదు. వారి ఈ సంకల్పము, స్థిరత్వము కొన్ని సార్లు వారి వ్యతిరేకులను కూడ ఆశ్చర్యానికి గురి చేసెను. ఈ వ్యక్తి ఎంతటి గట్టి హృదయము కలిగి వుంటే గాని ఏదియును వారిని వారి స్థలము నుండి కదలనివ్వలేదు. వాస్తవానికి ఆ కాలములో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పదములలో ఒక ప్రత్యేకమైన వైభవము, గాంభీర్యము యుండెడిది. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడు మాట్లాడినా చాలా వైభవము, గాంభీర్యము తొణికిసలాడేది. వారి ఈ మాటలలో, ఆపదల ఈ తుఫానులో వారి తల మరింత పైకి లేచేది. ఈ దృశ్యము ఒక వైపు ఖురైష్‌లను ఆశ్చర్యానికి గురి చేసేది మరో వైపు వారిని భయభ్రాంతికి కూడ గురి చేసేది. ఆ రోజులను విశ్లేషించుచు సర్ విలియమ్ మియూర్ కూడ ఇట్లు వ్రాసెను.

ఆ రోజులలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన జాతికి ఎదురుగా ఎలా ధైర్యముతో నిలబడిరనగా కొన్ని సార్లు కదులుటకు కూడ అవకాశము యుండెడిది కాదు. తమ విజయము పట్ల సంపూర్ణ నమ్మకముండెను. కాని బాహ్య రూపంలో అచేతన, నిస్సహాయ స్థితిలో వారు తమ చిన్న సమూహముతో ఆ కాలములో ఒక పులి నోట్లో చిక్కుకున్నట్లు కనిపించుచుండిరి. అయినను తనను ప్రవక్తగా పంపిన దేవుని సహాయ వాగ్దానముల పట్ల వారికి ధృఢమైన నమ్మకముండెను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన చోట ఎంత గట్టి నమ్మకముతో నిలబడి యుండిరనగా వారిని ఏదియును కదిలించలేక పోయెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అది ఇస్లాం కొరకు చాలా క్లిష్టమైన సమయమై యుండెను. మక్కా వారి తరపున పూర్తిగా నిరాశ ఎదురయ్యేను. కాని మదీనాలో ఆశా కిరణం కనిపించుచుండెను. మదీనా కూడ మక్కా, తాయిఫ్ వలె తమను రద్దు చేయునా లేక దాని అదృష్టము మంచిగా యున్నదా అని బైఅత్ చేసి తిరిగి పోయిన వారి వైపు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా శ్రద్ధతో చూచుచుండిరి. కావున హజ్ సమయము రాగానే వారు ఎంతో ఉత్సాహముతో తమ గృహము నుండి బయటికి వచ్చి మినా వైపు అఖ్బ ప్రాంతములో అటు ఇటు చూడసాగిరి. అక్కడున్న యస్రబ్ చిన్న బృందమును వారు చూచిరి. ఆ సభ్యులు వారిని చూచి సత్వరమే గుర్తు పట్టి, ఎంతో ఆప్యాయత, అభిమానముతో ముందుకు వచ్చి వారిని కలిసిరి. ఈ సారి 12 మంది వచ్చిరి. ఐదుగురు గత సం॥ ధృవీకరించిన సభ్యులు కాగా ఏడుగురు క్రొత్త సభ్యులుండిరి. ఔస్, ఖజ్రజ్ రెండు తెగలకు సంబంధించిన వారుండిరి. హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమిర్ కూడ ఈ బైఅత్‌లో పాల్గొనిరి.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల నుండి దూరము జరిగి ఒక లోయలో వారితో భేటి అయిరి. వారు యస్రబ్ పరిస్థితులు వివరించిరి. ఈ సారి అందరు నిర్ణీత పద్ధతి ప్రకారము వారి హస్తమున బైఅత్ ప్రతిజ్ఞ చేసిరి. మదీనాలో ఇస్లాం స్థాపనకు ఈ బైఅత్ పునాది రాయిగా నిలిచెను. మీరు ఈ ప్రతిజ్ఞను స్థిరత్వము, సహనముతో పాటించినచో మీకు స్వర్గము లభించును. వెనుకంజ వేసినచో మీ విషయము అల్లాహ్ తఆలా చూచుకొనును. అతడు కోరిన విధముగా మీతో వ్యవహరించును.

చరిత్రలో ఈ బైఅత్ అఖ్బ ఊలాగా ప్రసిద్ధి చెందెను. ఎందుకనగా బైఅత్ తీసుకున్న ప్రాంతము పేరు అఖ్బగా యుండెను. ఇది మక్కా–మినాకు మధ్యన యున్నది. అఖ్బ అనగా ఎత్తైన పర్వత దారి. ఈ క్రొత్త ముస్లిములు మక్కా నుండి తిరిగి వెళ్లుచు మాతో ఒక ఇస్లామీయ బోధకున్ని పంపినచో అతడు మాకు ఇస్లాం బోధించును, మా అన్యారాధకులైన సోదరులకు ఇస్లాం ప్రచారము చేయునని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విన్నవించుకొనిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుద్దార్ తెగకు చెందిన ఒక వినమ్రపూర్వక యువకుడు ముస్అబ్ బిన్ ఉమైర్‌ను వారితో పంపిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. బైఅతె అఖ్బా సానియా 13 నబ్వీ సం॥లో జరిగినది. ఇందులో 70 మంది

అన్సార్ బైఅత్ చేసిరి. హ॥జ్రత్ అఖ్బా బిన్ ఆమిర్ బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు అన్ని యుద్ధములలో ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వారు ఆకుపచ్చని రంగు దుస్తుల వలన సైన్యములో ప్రత్యేకంగా కనిపించుచుండిరి. హ॥జ్రత్ అబూబకర్ ఖిలాఫత్ హయాంలో హి॥జ్రి 12వ సం॥లో యమామ యుద్ధములో వారు అమరులైరి.

హ॥జ్రత్ అఖ్బ బిన్ ఆమిర్ ఇట్లనిరి. నేను నా కుమారుణ్ణి అతని బాల్యములోనే తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఇట్లు వేడుకొంటిని. నా తల్లి దండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాక! నా కుమారుడు అల్లాహ్ తఆలాతో ప్రార్థన చేయుటకు అతనికి ప్రార్థనలు నేర్పించండి. అతణ్ణి కరుణించండి. వారిట్లనిరి. ఓ బాలుడా! ఇట్లు పలుకుము. اللھم انی اسئلک صحۃ فی ایمان و ایمان فی حسن خلق و صلاحا یتبعہ نجاۃ అనగా ఓ అల్లాహ్! విశ్వాసములో వుండగా నేను ఆరోగ్యమును యాచించుచున్నాను. విశ్వాసముతో పాటు సత్ప్రవర్తనలను కోరుచున్నాను. సంస్కరణ తర్వాత విజయమును ఆశించుచున్నాను. అల్లాహ్ తఆలా ఈ అనుచరుల స్థాయి అంతస్థులను పెంచుగాక!

ఇప్పుడు నేను అమెరికాకు చెందిన చాలా ప్రాచీన అహ్మది అయిన ఒక మహిళ గురించి ప్రస్తావింతును. వారి జనాజ నమాజ్ కూడ చదివింతును. వారి పేరు సిస్టర్ ఆలియా షహీద్ గారు. వీరు కీ॥ శే॥ అహ్మద్ షహీద్ గారి సతీమణి. 26 డిసెంబర్ తేదీన వీరు మృతి చెందిరి. అల్లాహ్ తఆలా వీరికి చాలా సుదీర్ఘ ఆయువు ప్రసాదించి సేవ చేయుటకు అనుగ్రహించెను. ఆరోగ్యము కూడ ప్రసాదించెను. వారి వయసు 105 సం॥లు. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! انا للہ وانا الیہ راجعون۔

వారి గురించి అమెరికా అమీర్ గారిట్లు వ్రాసిరి. 1936 సం॥లో బైఅత్ చేయు అనుగ్రహము వారికి లభించెను. 1963 నుండి 1966 వరకు అమెరికా సదర్ లజ్నగా సేవలందించు అనుగ్రహము పొందిరి. 50 సం॥ల కంటే ఎక్కువ ఒక సుదీర్ఘ కాలము వరకు లజ్న ఇమాఇల్లాహ్ అమెరికాలో జనరల్ కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి, విద్యా కార్యదర్శి, ప్రజా సేవ కార్యదర్శి, స్థానిక సదర్ లజ్నగా సేవలందించు అనుగ్రహము పొందిరి. జమాఅత్, ఖిలాఫత్‌తో ఎల్లప్పుడు గట్టి సంబంధము కలిగి వుండిరి. అన్ని రకాల త్యాగము కొరకు సదా సిద్ధముగా యుండేవారు. ఎంతో ప్రేమానురాగము, ఆప్యాయతగా యుండేవారు. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారిలో నున్న ధార్మిక సేవ స్ఫూర్తి, ఉత్సాహమును వారి సంతానములో కూడ కల్పించుగాక!

☆ ☆ ☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.......................................................................

.......................................................................

.......................................................................